తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
26 ఏప్రిల్ 2026
పేజీలు : 8

## కార్యదర్శి సార్.. "ఇదిగోండి లంచం"



జగిత్యాలలో ఒక పేద మహిళ కన్నీటి కథ

**జగిత్యాల జిల్లా క్రైమ్ 25 జనంసాక్షి :** ఒక పేద మహిళ చేతిలో డబ్బుల కట్ట. ఎదురుగా ప్రభుత్వ ఆఫీసు. ఆమె గొంతులో వణుకు. కళ్లలో నీళ్లు. ఆమె అంటోంది: "ఇదుగోండి సార్? మీరు అడిగిన యాభై వేలు? ఒక్క రూపాయి తక్కువ కాదు? ఇప్పుడు మా పని చేస్తారా?" ఇది సినిమా సన్నివేశం కాదు. ఇది నిజ జీవితం. మన చుట్టూ జరుగుతున్న కఠిన సత్యం. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూర్ గ్రామంలో రేంగుంట గంగమ్మ (భర్త: రేంగుంట రాజు)

మిగతా4లో



### ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు
## సద్వినియోగం చేసుకోవాలి

○ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు
○ గింజ కటింగ్ లేకుండా కొనుగోళ్లు
○ ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

ఎలిగేడు,ఏప్రిల్ 25(జనంసాక్షి) : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు వారి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.

మిగతా4లో

## అడిషనల్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘ నాయకులు



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 25 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా కు నూతనంగా వచ్చిన అడిషనల్ కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి (రెవిన్యూ)ని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ గౌడ్ మాట్లాడుతూ... గెజిటెడ్ అధికారుల సంఘం సహకారనీ ఎల్లప్పుడూ ఉంటుందని, మీతో కలిసి పని చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ను కలిసిన వారిలో ప్రధాన కార్యదర్శి అడ్ల అరవింద్ రెడ్డి, ఏఓ గడ్డం సుధాకర్, తాసిల్దార్ గందె లక్ష్మీనరసింగా రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగవెల్లి రామ్మోహన్, కోశాధికారి ఉగ్రపు నాగరాజు, మాధవరం వీణ, చింతల రోహిత్, అలుగువెల్లి కొండల్ రెడ్డి, హమీద్ షా ఖాన్ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

ఎల్లారెడ్డిపేట మండలంలోని కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల పరిశీలన



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25, (జనంసాక్షి) :** రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని రాజన్నసిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ రైతులకు సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని శ్రీలలిత పరమేశ్వరీ, రుద్ర శివ ఇండ్రస్ట్రీస్, శ్రీ రాజరాజేశ్వర ఇండ్రస్ట్రీస్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆగ్రో ఇండ్రస్ట్రీస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్‌తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ గొల్లపల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు వచ్చారని తెలియగానే గ్రామ సర్పంచ్ కొండ రమేష్‌గౌడ్ అదనపు కలెక్టర్ వద్దకు వెళ్లి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రెండు రైస్ మిల్లులు ధాన్యం కొనుగోలు చేసేలా అలాన్మెంట్ జారీ చేయాలని కోరారు. ధాన్యం ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ వెంట తహాశీల్దార్ సుజాత, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రావణ్‌లు ఉన్నారు.

## ప్రతి ఓటరికి ఆధారాలు తప్పనిసరి

○అంతర్గాం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..
○ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను మే 30లోపు పూర్తి చేయాలి.. ○ అనవసర తొలగింపులు చేయొద్దు..
○ ఖచ్చితమైన వివరాలతో మ్యాపింగ్ నిర్వహించాలి.. ○ పెద్దపల్లి ఐటీఐ కళాశాలలో ఓటర్ మ్యాపింగ్ పరిశీలన..



**అంతర్గాం, జనంసాక్షి** జిల్లాలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను ఖచ్చితంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం అంతర్గాం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, కార్యాలయ పనితీరును సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుతున్న సేవలు సమయానికి, పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మొగల్ పహాడ్ గ్రామ భూ సేకరణ ఎన్. టీ. పి. సి. అంశానికి సంబంధించి కొంతమంది రైతులు సమర్పించిన అభ్యంతరాలపై విచారణ చేసిన వివరములను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తూము రవీందర్ పాల్గొన్నారు. అనంతరం పెద్దపల్లి ఐటీఐ కళాశాలలో నిర్వహిస్తున్న ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు×. ప్రతి ఓటరికి సంబంధించిన ఆధారాలను తప్పనిసరిగా సేకరించాలని, మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనవసరంగా ఓటర్ల తొలగింపులు చేయరాదని స్పష్టం చేస్తూ, ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను మే 30వ తేదీ లోపు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు దూరం చేసేందుకు వార్డు బాట

### నగర మేయర్ మహంకాళి స్వామి..



**గోదావరిఖని, జనంసాక్షి :** ప్రజల సమస్యలు దూరం చేసేందుకే ఎంఎల్ఎ ఆదేశాల మేరకు వార్డు బాట పట్టామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.

మిగతా 4లో



## జిల్లా వైద్య -ఆరోగ్య శాఖ, ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ

### - జెండా ఊపి ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్

పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :
ప్రపంచ మలేరియా దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా ప్రధాన ఆసుపత్రి పెద్దపల్లి నుండి అయ్యప్ప స్వామి చౌరస్తా వరకు తిరిగి జిల్లా ఆసుపత్రి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమును డాక్టర్ కె ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ “మలేరియా నిర్మూలన లక్ష్యంతో ముందుకు సాగుదాం, ఇప్పుడు మనం చేయగలం , ఇప్పుడు మనం చేయవలసిందే” . ఈ థీమ్ తో వివిధ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మలేరియా మరియు ఇతర జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ చేపట్టు చున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ బి శ్రీరాములు, డాక్టర్ కె.వి సుధాకర్ రెడ్డి మరియు వైద్య అధికారులు డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సంయుక్త, డాక్టర్ మారుతి, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, డిపిఎంఓ రమేష్, వైద్య సిబ్బంది రాజేష్ రవీందర్ అంజయ్య మరియు రాగినేడు, రాఘవపూర్, పెద్దపల్లి ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఏఎన్ఎంలు, ఆశాలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య



**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య వార్డు కౌన్సిలర్లతో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఒ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో 4వ వార్డులో రైల్వే స్టేషన్ రోడ్డు హనుమాన్ నగర్ లో 30 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం, 5 వార్డులో 18 లక్షల రూపాయలతో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మహిళా పోలీస్ స్టేషన్ వచ్చేవారికి రేకుల షెడ్డు మరియు టాయిలెట్స్ నిర్మాణం అలాగే 10వ వార్డులోని క్రిస్టియన్ స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం చేయడం జరుగుతుందని ఎందుకు సహకరిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లకు, మున్సిపల్ కమిషనర్ కి వారి సిబ్బందికి పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు కొమ్ము సుధాకర్ అక్కేపల్లి సుజాత క్రాంతి,పూదరి అనూష మహేందర్,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్,వార్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్, సాగర్,వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## కాలనీ అభివృద్ధి పనులకు సర్పంచిని కలిసిన శివపార్వతి నగర్ వాసులు

**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :**
మండలంలోని అప్పన్నపేట గ్రామంలోని శివపార్వతి నగర్ కాలనీకి చెందిన పలువురు కాలనీ వాసులు శనివారం సర్పంచ్ ఆరె సంతోష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పలు అభివృద్ధి కార్యక్రమాల నివేదికతో పాటు పలు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఇందులో భాగంగా కాలనీలో నిర్మాణంలో వున్న కమ్యూనిటి హాల్ ను అభివృద్ధి చేయించి, ఉపయోగంలోకి తేవాలని, డ్రైనేజీ పనులు, అలాగే సిసి రోడ్డు నిర్మాణ పనులతో పాటు పలు అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు వారు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలను ఎమ్మెల్యే విజయరమణా రావు గారితో మాట్లాడి అవసరమైన నిధులను కేటాయించాలని కోరతానని ఆయన తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో ఆకారపు రాజి రెడ్డి, బోనాల నాగరాజు, కట్ల వెంకట స్వామి, మధుకర్, కన్నం రాజమౌళి, బన్నీ,రాజేశ్వర్ రావు,బొడ్డు లక్ష్మి నారాయణ,అయిట్ల లక్ష్మణ్,బబ్బీ,ఒద్ది శంకర్ తో పాటు పలువురు కాలనీవాసులు.

## ఇంచార్జ్జి కార్మిక శాఖ ఆధికారిగా రఫీ బాద్యతల స్వీకరణ

**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :**



పెద్దపల్లి ఇంచార్జ్జి కార్మికశాఖ అధికారిగా మహమ్మద్ రఫీ బాద్యతలు చేపట్టారు. ప్రస్తుతం రఫీ కరింనగర్ అధికారిగా బాద్యతలు నిర్వర్తిస్తున్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే కారణంతో పెద్దపల్లి కార్మికశాఖ అధికారి నిగా వ్యవహరించిన హేమలతను కార్మికశాఖ స్పెషల్ కమీషనర్ పమేళ సత్పతి సస్పెండ్ చేశారు. ఈ సందర్భం గా ఇంచార్జ్జి బాద్యతలు చేపట్టిన రఫీ మాట్లాడుతూ, పెండింగులో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేస్తానని, ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇదిలా ఉండగా నూతనంగా బాద్యతలు చేపట్టిన ఆయనకు కార్మిక సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## రాజన్న కోడెల గోశాలకు.. పశుగ్రాసం అందజేసిన ఏఎస్ఐ దేవేందర్ రెడ్డి

**గంభీరావుపేట ఏప్రిల్ 25 (జనంసాక్షి);**



ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ కాశీగా, ప్రసిద్ధి చెందిన.. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని, కోడెల గోశాలకు.. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న దేవేందర్ రెడ్డి 340 కట్టల పశుగ్రాసాన్ని.. రెండు డీసీఎంలు, ఒక ట్రాక్టర్ ద్వారా అందజేశారు. ముస్తాబాద్ మండలం, చికోడు గ్రామానికి చెందిన, దేవేందర్ రెడ్డి, తన వ్యవసాయ పొలంలోని.. పశుగ్రాసాన్ని రాజన్న ఆలయంలో ని గోశాలకు విరాళంగా అందించినట్లు పేర్కొన్నారు, ఆలయం వారు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## వీణవంక జనగణన విధులను పారదర్శకంగా నిర్వహించాలి అడిషనల్ డిస్టిక్ సెన్సెస్ ఆఫీసర్ :వెల్ది కిషన్ రావు

**వీణవంక ఏప్రిల్ 25 (జనం సాక్షి)**
వీణవంక సెన్సెస్ 2027 లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణన కార్యక్రమంలో భాగంగా వీణవంక మండలం చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని అడిషనల్ డిస్టిక్ సెన్సెస్ఆఫీసర్ వెల్ది కిషన్ రావు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన గణన ప్రక్రియలో భాగస్వాములైన ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లు పారదర్శకంగా విధులను నిర్వహించాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పలు ప్రభుత్వ పథకాలకు ఈ డాటా ఉపయోగపడుతుందని ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని తెలియజేశారు.ఈసారి జన గణన పూర్తిగా డిజిటల్ మోడ్ లో నిర్వహించబడుతుందని అన్ని వివరాలు మొబైల్ లోనే సేకరింపబడతాయని తెలిపారు. రేపటినుండి సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం ప్రారంభపడు తుందని ఇందులో ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలు నమోదు చేసుకుంటే వారికి ఒక ఐడి కేటాయింపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీణవంక తహశీల్దార్ రాజా మల్లయ్య,ఫీల్డ్ ట్రైనర్లు కరుణాకర్ రెడ్డి,బాలాజీ రెవెన్యూ సిబ్బంది రమేష్,ఖాసీం,సుధాకర్ రెడ్డి, ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ముగిసిన జనగణన శిక్షణ

**ఎడపల్లి, ఏప్రిల్ 25 ( జనంసాక్షి ) :**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జనగణన 2027 ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు మండలంలో రెండు విడతల శిక్షణ తరగతులు శనివారంతో ముగిసాయని మేడిపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా ఇళ్ల జాబితా, జనాభా లెక్కల సేకరణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి మాట్లాడుతూ, తొలిసారిగా పేపర్ రహితంగా, మొబైల్ అప్లికేషన్ ద్వారా జనగణన జరగనుండటంతో, ఎన్యూమరేటర్లకు మొబైల్ యాప్ వాడకంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జనగణనలో ఎన్యూమరేటర్స్ పాత్ర కీలకం అని, గృహ గణన, గృహ జాబితా తయారు చేయడం చాలా ముఖ్యమైన మొదటి కర్తవ్యమని తెలిపారు. ఆ ప్రక్రియను పకడ్బందీగా, తప్పులు లేకుండా చేయాలన్నారు. మొదటిసారిగా పేపర్ వాడకుండా మొబైల్ యాప్ ద్వారానే జనగణన జరుగుతుందని ఆయన వెల్లడించారు. గ్రామాలలో ఇండ్ల జాబితా, గ్రామ వివరాలు నమోదు చేయడంలో కార్యదర్శులు సహకరిస్తారని తెలిపారు. వారి సహకారంతో తప్పులు లేకుండా జనాభా లెక్కలు తయారు చేయాలని సూచించారు. మొదటి దశలో ప్రాంతంలో ఉన్న అన్ని ఇండ్లను గుర్తించి, వాటి వివరాలు నమోదు చేయడం, ఇళ్ల సంఖ్య, నిర్మాణం, సౌకర్యాలు నీరు, విద్యుత్, మరుగుదొడ్డి మొదలైన వాటి గురించి సమాచారం సేకరించడం జరుగుతుందన్నారు. తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిజాయితీగా బాధ్యతాయుతంగా వినయంగా మర్యాదగా, పారదర్శకంగా , ఓర్పుతో కచ్చితంగా సమాచారాన్ని సేకరిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనాభా లెక్కల నమోదుకు ప్రజలు సహకరించాలి:తహశీల్దార్ పుష్పలత

**రుద్రంగి ఏప్రిల్ 25 (జనంసాక్షి):** దేశ వ్యాప్తంగా చేపడుతున్న జనాగణన జనాభా లెక్కల నమోదుకు ప్రజలు సహకరించాలని,అలాగే స్వీయ గణన ద్వారా మీ పూర్తి సమాచారాన్ని ఆన్లైన్ చేసుకోవాలని రుద్రంగి తహశీల్దార్ పుష్పలత కోరారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో పుష్పలత మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మన గ్రామం,మన రాష్ట్రం,మన దేశం,అభివృద్ధి చెందా లంటే ముందుగా జనాభా లెక్కల నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావాలని అలా పూర్తి కావాలి అంటే ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండి జనగణనకు సహకరించాలని కోరారు.దేశవ్యాప్తంగా చేపడుతున్న జనాభా లెక్కల నమోదుకు ప్రజలు సహాకరించాలని. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ఆన్లైన్ నమోదు కొనసాగుతుందని తెలిపారు.అలాగే స్వీయ గణన అనగా ఆన్లైన్ లో మీకు సంబందించిన పూర్తి వివరాలను https://se. census.gov.in అనే వెబ్సైట్ లో మిరే నమోదు చేసుకునే అవకాశం ఉందని అన్నారు.ఆన్లైన్ లో జన గణన నమోదు చేసుకోవడం ద్వారా సమయం ఆదా అవుతుందని అన్నారు.దేశ జనాభా లెక్కలు అంటే వట్టి లెక్కలు కావని మన అభివృద్ధి కి పునాది, భవిష్యత్ కు బంగారు దారి అని అలాగే ప్రభుత్వ పథకాలు పక్కగా అమలు జరగాలంటే జనాభా లెక్కలు తప్పని సరని అన్నారు.జనాభా లెక్కల నమోదు వల్ల రేషన్ కార్డులు తొలగి పోతాయని ప్రభుత్వ పథకాలు రావనే భయభ్రాంతులకు గురి కావద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ అవగాహనతో జనాభా లెక్కల కార్యక్రమన్నీ విజయవంతం చేయాలని ప్రజలకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి, ఎంపీడీవో నటరాజ్,సిబ్బంది పాల్గొన్నారు.



# కార్యదర్శి సార్.. ఇదిగోండి లంచం"

అనే మహిళకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఇల్లు లేని పేదలకు ఆసరాగా ప్రభుత్వం ఇచ్చేదే ఈ ఇల్లు. కానీ ఈ ఇల్లు తనకు రావాలంటే గంగమ్మకు ఒక అడ్డంకి వచ్చింది. "ముగ్గు పోసిన ఫొటోలు అప్లోడ్ చేయాలి" అనే చిన్న పనికి గ్రామ కార్యదర్శి ఆరిఫొద్దీన్ అనే అధికారి యాభై వేలు లంచం అడిగారు. అవును. ఇల్లు లేని పేద మహిళ దగ్గర యాభై వేలు లంచం.గంగమ్మ బాధ అక్కడితో ఆగలేదు. ఆమె భర్త పేరు మీద ఉన్న కొంచెం స్థలాన్ని తన పేరు మీదకు మార్చుకోవడానికే ఇంతకుముందు ముప్పై వేలు లంచం ఇచ్చేసింది. ఇప్పుడు ఇల్లు కోసం మరో యాభై వేలు. మొత్తం ఎనభై వేలు. ఒక పేద కుటుంబానికి ఎనభై వేలు అంటే అది డబ్బు కాదు ? అది చెమట, అప్పు, బాధ, అవమానం. గంగమ్మ ఒకటే ప్రశ్న అడిగింది. ఆ ప్రశ్న ఒక్కటే చాలు మన వ్యవస్థను కుదిపేయడానికి. "ఉండటానికి దిక్కు లేకపోతేనే ప్రభుత్వం ఇల్లు ఇస్తుంది? ఆ ఇల్లు కోసం డబ్బులు అడిగితే మేమేం చేయాలి సార్?" ఆమె మాటలు నిజమే. పేదరికంలో ఉన్నవారికే ఈ ఇండ్లు. అలాంటి వారి దగ్గరే లంచం అడిగితే, వారు ఎక్కడికి వెళ్లాలి?కొందరు అనవచ్చు.. "అది గ్రామ కార్యదర్శి ఆరిఫొద్దీన్ తప్పు మాత్రమే" అని. కానీ నిజం అది కాదు. ఎందుకు ఇలా జరుగుతోంది? పై వారు పర్యవేక్షణ సరిగా చేయడం లేదు. ఫిర్యాదు చేయడానికి సులువైన దారి లేదు. అవినీతి చేస్తే తగిన శిక్ష పడటం లేదు. ఇవన్నీ కలిపే ఇలాంటి సంఘటనలు రోజూ జరుగుతున్నాయి. గంగమ్మ ఒక్కర్తే కాదు ఇలా బాధపడేది. మన చుట్టూ ఎంతో మంది ఉన్నారు. వాళ్లకు తెలుసు ? లంచం ఇవ్వకపోతే పని జరగదని. తెలిసీ ఇస్తారు. ఎందుకంటే వాళ్లకు వేరే దారి ఉండదు. ఇది చాలా బాధాకరమైన నిజం.గంగమ్మ ఘటనపై ప్రభుత్వం పూర్తి స్థాయి విచారణ చేయించాలి. గ్రామ కార్యదర్శి ఆరిఫొద్దీన్ తో సహా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. గంగమ్మకు వెంటనే ఇల్లు ఇప్పించాలి. ఇక మీద ఇలాంటివి జరగకుండా పారదర్శక వ్యవస్థను తీసుకురావాలి. లంచం ఇచ్చిన పేదలను నేరస్తుల్లా కాకుండా బాధితుల్లా చూడాలి. గంగమ్మ చేతిలోని యాభై వేలు ? అవి కేవలం డబ్బులు కావు. అవి ఆమె కన్నీళ్లు. కన్నీళ్లను డబ్బుగా మార్చే ఆ వ్యవస్థ ఎంత పెద్దదైనా ? మనుషుల ముందు అది చిన్నదే. ఈ కథ గంగమ్మ కథ మాత్రమే కాదు. ఇది మన సమాజానికి అద్దం. ఇకనైనా మార్పు రావాలి. అది ప్రభుత్వం చేతుల్లోనే కాదు.. మనమందరి చేతుల్లోనూ ఉంది.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

శనివారం ఎలిగేడు మండలం లోని దూళికట్ట, ఎలిగేడ్, నర్సాపూర్, నారాయణపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి గింజ కటింగులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.అన్ని గ్రామాలలో ఐకెపి సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. రైతులెవరు ధైర్యపడవద్దని ప్రభుత్వం పూర్తి కొనుగోలు చేపట్టి మద్దతు ధరను అందిస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు విధిగా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం మ్యాచర్ వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని సూచించారు. రెండున్నర సంవత్సరాల కాలంలో 5 పసళ్ళు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేపట్టామని గత ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని 15 నుండి 20 కిలోల వరకు కటింగ్లు చేపట్టారని అన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డి సి ఓ వెంకటేష్, సి ఓ విక్రమ్, రవీందర్, మరియు పలు సర్పంచులు, మండల వ్యవసాయ అధికరి మండలం పార్టీ అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుగ్యాల సంతోష రావు, వెంకటేష్, రమేష్,పుల్ల రావు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో పాటు రైతులు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు దూరం చేసేందుకు వార్డు బాట

### నగర మేయర్ మహంకాళి స్వామి

వార్డు సందర్శనలో భాగంగా శనివారం 2 వ డివిజన్, జంగాల పల్లి, న్యూ పోరెట్ పల్లి తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పోరేటర్ వెంగళ బాపుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టిపిసి నాలా కారణంగా దాదా పుగా ప్రతి వర్షాకాలంలో ఈ ప్రాంతం ముంపుకు గురవుతుందని అన్నారు. దశాబ్దాల తరబడి నాలా లో పూడిక తొలగించకపోవడం తో చిన్న వర్షానికి కూడా ఇళ్ళల్లోకి నీరు వస్తున్నాయని అన్నారు. ఈ మేరకు ఎన్ టి పి సి అధికారులను సంప్రదించగా వారు నాలాలో పూడిక తొలగించడానికి అంగీ కరించారని త్వరలో పనులు ప్రారంభం అవుతా యని అన్నారు. ఈ దఫా వరద ప్రభావం ఉండ కుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్టీ కాలనీలో ఒక వంతెన కూడా నిర్మించడా నికి చర్య తీసుకోవలసిందిగా ఎన్టిపిసి అధికారు లను కోరినట్లు తెలిపారు. రెండవ డివిజన్ లో కొన్ని చోట్ల అండర్ గ్రౌండ్ డ్రై నేజ్ అవసరం ఉందని వార్డు సందర్శనలో గుర్తించా మని త్వరలో నిర్మాణం చేపడతామని అన్నారు. సింగిల్ ఫేజ్ విద్యుత్ తో సమస్యలు ఎదురవు తున్నాయని స్థానికులు దృష్టికి తీసుకువచ్చారని వెంటనే త్రీ ఫేజ్ సరఫరా కొరకు తగు చర్యలు తీసుకోవల సిందిగా ఎన్పిడిసిఎల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. కొన్ని చోట్ల విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్న విషయం కూడా గమనించామని మిడిల్ పోల్స్ వేసి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. వంగి పోయిన, శిథిలమైన స్తంభాలను కూడా తొలగిం చాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పైప్ లైన్లు ఉన్నప్పటికీ నల్లా కనెక్షన్ కొరకు దరఖాస్తు చేసుకోలేదని గమనించామని వారికి మునిసిపల్ సిబ్బంది చే అవగాహన కల్పించి ఇప్పిస్తామని అన్నారు. నగరాన్ని శుభ్రంగా, సుందరంగా తీర్చి దిద్దడానికి ఎన్ ఎల్ ఎ , పాలక వర్గం చేస్తున్న కృషికి తోడుగా కాలువలు , రోడ్లపై చెత్త వేయ కుండా ప్రజలు సహకరించాలని కోరారు. రోడ్లు , కాలువలపై ఆక్రమణలు చేయవద్దని స్థానికు లను కోరారు . ఈ విషయం పై మేయర్ ఆదేశా ల మేరకు వార్డు సందర్శనలో భాగంగా మెప్మా సిబ్బంది , అంగన్ వాడీ సిబ్బంది ఇంటిం టా తిరుగుతూ స్థానికులకు అవగాహన కల్పించా రు. డివిజన్ లోని పలు వీధుల్లో రోడ్లు మీదకు వచ్చి దారికి అడ్డుగా ఉన్న పిచ్చి చెట్లు , చెట్ల కొమ్మలను మేయర్ దగ్గరుండి ఆదేశాలు ఇస్తూ తొలగింపజేశారు.. అప్పటికప్పుడే వాటిని ట్రాక్టర్ ల ద్వారా తరలించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ద్వారా సిబ్బందికి , అధికారు లకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ మెరుగు భూలక్ష్మి నగర పాలక సంస్థ ఎస్ . ఇ.గురువీర ,ఇ ఇ .పివి రామ న్ , టిపిఎస్ నవీన్ , డి.ఇ ఇ జగదీష్ , షాభా జ్ , ఎఇఇమీల్ , సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , నాయకులు దాసరి విజయ్ , వెంగళ పద్మలత మెప్మా ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## కవిత సభకు తరలిన జాన్కంపేట్ నాయకులు



**ఎడపల్లి, ఏప్రిల్ 25 ( జనంసాక్షి ) :** శనివారం మేడ్చల్ లోని మునీరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సభకు ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామం నుండి నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ మేరకు రాచర్ల శేఖర్ రాజు ఆధ్వర్యంలో గ్రామం నుండి వందల సంఖ్యలో కవిత సభకు తరలి వెళ్లారు. కవిత తన పార్టీ పేరును టీఆర్ఎస్ గా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేయడంతో పాటు ఎడపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర సేనకు తగిన గుర్తింపు లభించే విధంగా కృషి చేస్తానని రాచర్ల శేఖర్ రాజు స్పష్టం చేశారు. ఆయన వెంట నరసయ్య, మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు.

## హిందూ ధర్మం విశిష్టతను తెలుసుకోవాలి..

**మల్లాపూర్, ఏప్రిల్ 25(జనంసాక్షి )**

హిందూ ధర్మం విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సత్యానంద్ ఆశ్రమం వ్యవస్థాపకులు ఆధ్యాత్మికవేత్త శ్రీ శ్రీ విశోకతీర్థ స్వామి అన్నారు మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ గుండు సాయి మధుకర్ తో కలిసి పాల్గొన్నారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మేళనాన్ని ప్రారంభించారు మహిళలచే సామూహిక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ పురాణాలు ఇతిహాసాలు సాంప్రదాయాల ప్రభావంతో సనాతన ధర్మం ప్రారంభమైందని ఈ సనాతన ధర్మానికి భారతదేశ సమైక్యత కు ప్రతిరూపమే హిందూ సమ్మేళనం అన్నారు ప్రతి ఒక్కరూ హైందవ ధర్మ పరిరక్షణ దేశ సమైక్యత కోసం పాటుపడాలని హిందువులంతా సంఘటితమైతే భవిష్యత్తులో భారత దేశం విశ్వ గురు స్థానంలో పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ ఉపసర్పంచ్ ప్రణయ్ విష్ణువర్ధన్ రాజు దువ్వ నవీన్ గణేష్ నాగ శ్రీనివాస్ నరేందర్ రాజు అందే సత్యం నడిమెట్ల శ్రీనివాస్ లింగారెడ్డి వినోద్ భాస్కర్ అంజరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ మున్సిపల్ కార్యాలయం ముందు టియుసిఐ ఆధ్వర్యంలో ధర్నా

**బోధన్, ఏప్రిల్ 25 ( జనంసాక్షి ) :** బోధన్ మున్సిపల్ కార్మికుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు బి. మల్లేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎండలు విపరీతంగా మండుతున్నందున టెంపరేచర్ ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున బోధన్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య రంగంలోని కాంట్రాక్టు/ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉదయం 5 గంటల నుండి 11:00 గంటల వరకు మాత్రమే పనిచేయించాలని అన్నారు. అదేవిధంగా కార్మికులకు పనిముట్లు అంటే చీపుర్లు , పారలు, సబ్బులు,నూనె లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావలసిన ఆరు నెలల పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, పనిచేస్తున్న కార్మికులు మరణించిన, రిటైర్మెంట్ అయినటువంటి కార్మికుల యొక్క కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరము డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ మరియు చైర్మన్ లకు ఇచ్చి చర్చించడం జరిగింది. కమిషనర్ చైర్మన్లు సానుకూలంగా స్పందించారు మే ఫస్ట్ నుండి కార్మికులకు పని వేళలను సవరించి ఐదు నుండి 11:30 గంటల వరకు మాత్రమే పనిచేస్తామని చెప్పారు, కార్మికులకు రావలసిన ఆరు నెలల పి ఆర్ సి బకాయిలను కూడా చెల్లిస్తామని, చనిపోయిన మరియు రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబ సభ్యులను పని మీదికి తీసుకున్న విషయంలో సిడిఎంఏ ఆఫీస్ కు పంపామని వారి ఆదేశం ప్రకారము తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి పర్వయ్య, పెద్ద గంగమని, మరియమ్మ, పి భూమయ్య, ఎం అబ్బయ్య, సాయిలు, లావణ్య, శంకరమ్మ, లక్ష్మి, పవన్, నవీన్, గాదం రాజు, ఈ లాలయ్య, జి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందించిన కాంగ్రెస్ నాయకులు

**ముస్తాబాద్ ఏప్రిల్ 25 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు . కొప్పు పద్మ. ఈగ్గి రేఖ ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో. సర్పంచ్. బొమ్మెనా ఆంజనేయులు. ఉప సర్పంచ్ ఆస రంజిత్ కుమార్. వార్డ్ మెంబర్స్. గున్నాల వెంకటస్వామి గౌడ్. గున్నాల రేఖ వెంకటస్వామి గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు. కొప్పు రమేష్. ఒన్నజిపేట హరీష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కరెడ్ల కొండల్ రెడ్డి. చల్లపల్లి కొండల్ రెడ్డి. పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ పాల్గొన్నారు .



# రోడ్లపై మురుగు నీరు

## ఇబ్బందుల్లో ప్రజలు



**ముత్తారం ఏప్రిల్ 25(జనంసాక్షి)**

ప్రధాన రోడ్లపైనే మురుగు నీరుపారుతుండటంతో స్థానికులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలో డ్రైనేజీ లేకపోవడంతో ప్రధాన రహదారిపై మురుగు నీరు పారుతుంది. అలాగే మురుగునీరు నిల్వ ఉంటుండటంతో దోమల ప్రభావం వల్ల ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. అదే ప్రాంతంలో తాగునిటీ బోరు ఉండడంతో నీరు కలుషితం అవుతున్నాయి అని అభియోగాలు వెలువెతతుతున్నాయి. తాగునిటీ బోరు వద్ద శుభ్రం చేయకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి.. మురుగునీరు రోడ్లపై పారకుండా..నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యార్థుల్లో ఆవిష్కరణల దిశగా కంప్యూటర్ విద్య, రోబోటిక్స్ శిక్షణ

## డిఈఓ ఆరేపల్లి రాజయ్య

**కంప్యూటర్ విద్య ఏ ఐ రోబోటిక్స్ వేసవి శిక్షణ శిబిరంను ప్రారంభించిన జిల్లా విద్యాధికారి శారద**





**ఏప్రిల్,ఏప్రిల్ 25(జనంసాక్షి) :**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యవసరమైన డిజిటల్ భవిష్యత్తుకు సిద్ధం చేసే నైపుణ్యాలను అందించే లక్ష్యంతో, పెద్దపల్లి జిల్లాలో కంప్యూటర్ విద్య, కృత్రిమ మేధస్సు ఏ,ఐ రోబోటిక్స్‌పై జిల్లా స్థాయి వేసవి శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా దశలవారీగా కార్యక్రమ అమలు మొదలైందని. ఈ వేసవి శిబిరంలో మొత్తం 351 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఇది విద్యార్థులలో ఉన్న గొప్ప ఉత్సాహాన్ని క్రియాశీల భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తోందని, సుల్తానాబాద్ మండలంలో,84 మంది విద్యార్థులు పెద్దపల్లి లో 109 మంది విద్యార్థులు, రామగుండం లో80 మంది విద్యార్థులు, మంథని లో78 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని టీ ఫైబర్,సంస్థ, తన మౌభాగస్వామి అయిన 'సూపర్ టీచర్ సహకారంతో అమలు చేస్తోందని,ఈ శిబిరం ప్రాథమిక కంప్యూటర్ నైపుణ్యాలు, ఏ,ఐ,భావనల పరిచయం రోబోటిక్స్‌లో ఆచరణాత్మక శిక్షణపై దృష్టి సారిస్తూ, విద్యార్థులలో ఆవిష్కరణలను డిజిటల్ అక్షరాస్యతను పెంపొందిస్తుందని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి మునిసిపాలిటీ పరిధిలోను వారం రోజుల వేసవి శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు, క్రింది షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడుతుందని తెలిపారు.

మంథని - ఏప్రిల్ 27, 2026 నుండి ప్రారంభం

రామగుండం - మే 4, 2026 నుండి ప్రారంభం

పెద్దపల్లి - మే 11, 2026 నుండి ప్రారంభం

సుల్తానాబాద్ - మే 18, నుండి23 వరకు క్లాసులు నిర్వహించబడుతుందని విద్యార్థులకు నాణ్యమైన బోధన, ఆచరణాత్మక అభ్యాస అనుభవాన్ని అందించేలా, రాహుల్, ధీరజ్, వరుణ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్ రత్నాకర్ రెడ్డి, టి దివాకర్ డిఆర్పిఎస్ రవీందర్ కృష్ణారెడ్డి సి ఆర్ పి సదానందం, రామచంద్రం మంజుల ప్రిన్సిపాల్ సత్యం వివిధ ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అభివృద్ధి పరుగులు



- గత పాలకుల పాపమే పట్టణానికి శాపంగా మారింది
- కోట్లాది రూపాయలతో మున్సిపల్ అభివృద్ధి చేపడుతాం
- ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 25(జనంసాక్షి) :**

ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో పరుగుడుతోందని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 12 వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక స్థానిక వార్డు కౌన్సిలర్ అమీరి శెట్టి శ్రావణి రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా వచ్చిన విప్ కు వార్డు కౌన్సిలర్ తో పాటు స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాలనీలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయలతో సుల్తానాబాద్ మున్సిపల్ ను అభివృద్ధి పరిచామని ఒక్క 12వ వార్డు లో నే గతంలో 60 లక్షల రూపాయల పనులు చేపట్టగా ప్రస్తుతం 98 లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపడుతున్నట్లు వివరించారు. 100% అభివృద్ధి చేపట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం 500 రూపాయలకు గ్యాస్, జీరో కరెంట్ బిల్లు, తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలకు పెంచి పేదలను ఆదుకుంటున్నామని అలాగే ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామని త్వరలో భీమా పథకాన్ని సైతం తీసుకువస్తున్నామని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పావల వడ్డీ రుణాలు అందించామన్నారు. 2 లక్షల రూపాయల వరకు మహిళలకు అందిస్తున్నామని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు అందిస్తున్నామని బస్సులు ఇతర వ్యాపారాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సాధారణ మరణం పొందిన వారికి రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని అలాగే మాధవశాత్తు మరణించిన వారికి పది లక్షల రూపాయలను అందిస్తున్నామని తెలిపారు. గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం చేసిన పాపమే మున్సిపల్ కు శాపంగా మారిందని ఎలాంటి అభివృద్ధి పనులను నిర్వహించలేదని అన్నారు. గత ప్రభుత్వం చేయని పనులను సైతం రెండున్నర సంవత్సరాల కాలం లోనే చేసి చూపా మని గత పాలకులు సుల్తానాబాద్ ను భ్రష్టు పట్టించారని ప్రస్తుతం సుల్తానాబాద్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, వార్డు కౌన్సిలర్లు వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, అమీర్ శెట్టి శ్రావణి రాకేష్, ఉట్ల వర ప్రదీప్, బాకం సాయికిరణ్, కందునూరి సమతా కుమార్, ఇర్ల స్వరూప శేఖర్, తొర్రి కొండ ప్రభాకర్, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి , సుధీర్ రావు, నయీమ్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి సంతాప సూచకంగా..

## గనులు డిపార్ట్మెంట్ ల పై మౌనం పాటించిన సింగరేణి కార్మికులు..

- శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలి..
- ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను..




**గోదావరిఖని, జనంసాక్షి :** ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22 నుంచి జరిగిన ఆర్టీసీ సమ్మె సందర్భంగా నర్సంపేట డిపో కు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నెల 23 న తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మ హత్య చేసుకోగా, వైద్యం అందించే లోపే మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మృతి కి సంతాప సూచకంగా శనివారం అర్జీ వన్ ఏరియా లోని గనులు, డిపార్ట్మెంట్స్ , ఓసిపి 5 లలో గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆద్వర్యంలో కార్మికుల తో కలిసి ఒక్క నిమిషం మౌనం పాటించి నివాళులు అర్పించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను పేర్కొన్నారు. అనంతరం ఆయన జిడికే 2ఏ ఇంక్లైన్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ శంకర్ గౌడ్ మృతి బాధాకరమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమ్మె కు ముందు ఇచ్చిన కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె నోటీసు పై చర్చించి పరిష్కారం చూపకుండా సమ్మె కు పోవడం వల్ల నిర్లక్ష్యం చేయడం వల్లే శంకర్ గౌడ్ మృతి చెందాడని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్య నని ఆయన ఆరోపించారు. కార్మికులు ఆర్టీసీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ లాభాలు గడించిన రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం వారి సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్యం చేయడం వల్ల ఒక నిండు ప్రాణం బలి అయిందని, ఇది యాజమాన్యం , ప్రభుత్వం అతని మృతి కి బాధ్యత వహించి వారి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్ మరియు పిట్ కార్యదర్శులు సంకె అశోక్, బోగ సతీష్ బాబు, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, చంద తిరుపతి, భక్తి శ్రీనివాస్, అటికేటి రాజు, బొల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని ఒప్పించాలి

ఎలిగేడు,ఏప్రిల్ 25(జనంసాక్షి) :

ఎలిగేడు మండలం,శివ పల్లి గ్రామంలో శాసనసభ్యులు పెద్దపల్లి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ను తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ టి జి హెచ్ఎంఏ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి కీలక అంశాలపై తమ వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం విద్యా వ్యవస్థలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఉన్న పదోన్నతి అవకాశాల లోటును దృష్టిలో ఉంచుకొని, ఉప విద్యాధికారులు డైట్ లెక్చరర్లు, జూనియర్ కాలేజ్ లెక్చరర్లు, బీడీ కాలేజీ లెక్చరర్లు, వంటి కీలక సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు తక్షణ పదోన్నతులు కల్పించాలని, టీజీ హెచ్ఎంఏకోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో సత్వర సంప్రదింపులు జరిపి సానుకూల ఉత్తర్వులు వెలువడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. అదేవిధంగా, ఇటీవల బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో, ముందుగా బదిలీలు తదుపరి పదోన్నతులు అనే క్రమంలో సమగ్ర షెడ్యూల్ విడుదల చేయించేందుకు, ముఖ్యమంత్రి ని ఒప్పించాలని టీ,జీ,హెచ్ఎం ఏ,మనవి చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, సానుకూలంగా స్పందిస్తూ, ఈ అంశంపై స్వయంగా ముఖ్యమంత్రి తో చర్చించి అనుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్పందనకు టీజీ హెచ్ఎం ఏ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీహెచ్ఎం ఏరాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాష్, ముఖ్య సలహాదారులు డా.పర్వతి సత్యనారాయణ,రాష్ట్ర బాధ్యులు పల్లెపాటి వేణుగోపాలరావు, నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చొప్పదండి శ్రీనివాస్ ,ఎర్రోజు రఘునందన చారి పాల్గొని సంఘం అభిప్రాయాలను సమగ్రంగా వివరించారు.



# ఓటర్ల తొలగింపులో పొరపాట్లు వద్దు

## పారదర్శకత ముఖ్యం!

- అంతర్గాం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను మే 30లోపు పూర్తి చేయాలి
- ప్రతి ఓటరికి ఆధారాలు తప్పనిసరి
- పెద్దపల్లి ఐటీఐ కళాశాలలో ఓటర్ మ్యాపింగ్ పరిశీలన

**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** జిల్లాలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను ఖచ్చితంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సూచించారు.శనివారం అంతర్గాం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, కార్యాలయ పనితీరును సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుతున్న సేవలు సమయానికి, పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మొగల్ పహాడ్ గ్రామ భూ సేకరణ ఎన్.టీ. పి.సి.అంశానికి సంబంధించి కొంతమంది రైతులు సమర్పించిన అభ్యంతరాలపై విచారణ చేసిన వివరములను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తూము రవీందర్ పాల్గొన్నారు.అనంతరం పెద్దపల్లి ఐటీఐ కళాశాలలో నిర్వహిస్తున్న ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారులి. ప్రతి ఓటరికి సంబంధించిన ఆధారాలను తప్పనిసరిగా సేకరించాలని, మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు



తీసుకోవాలని సూచించారు. అనవసరంగా ఓటర్ల



తొలగింపులు చేయరాదని స్పష్టం చేస్తూ, ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను మే 30వ తేదీ లోపు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### రోజు పెరుగుతున్న ఉష్ణోగ్రత నేపథ్యంలో

# ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

- మధ్యాహ్నం 11 గంటల నుండి3 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలి
- డాక్టర్ కే ప్రమోద్ కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండ వడదెబ్బ (ఈట్ వేవ్) కారణంగా కలిగే అనారోగ్య సమస్యలు మరియు మరణాలను నివారించేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, డాక్టర్ కే ప్రమోద్ కుమార్ సూచించారు.ప్రజలు పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు:మధ్యాహ్నం 11 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలి. బయటకు వెళ్లేటప్పుడు తలపై గుడ్డ/టోపీ ధరించాలి,గొడుగు వాడాలి.తరచుగా నీరు,(ఓ ఆర్ ఎస్) మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవాలి.తేలికపాటి, పలుచని, లేత రంగు దుస్తులు ధరించాలి.పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎక్కువగా జాగ్రత్తగా ఉండాలి. ఎండలో ఎక్కువసేపు పని చేయకుండా మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవాలి.బయట నిలిపిన వాహనాల్లో పిల్లలను ఒంటరిగా వదిలేయకూడదు.మద్యం, అధిక కాఫీ, టీ వంటి పానీయాలు తగ్గించాలి.



**వడదెబ్బ లక్షణాలు:** అధిక జ్వరం (శరీర ఉష్ణోగ్రత పెరగడం) తలనొప్పి, తల తిరగడం వాంతులు, అలసట,చర్మం ఎర్ర బడడం, చెమటలు ఆగిపోవడం ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొం దాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో హీట్ స్ట్రోక్ చికిత్సకు అవసరమైన సౌకర్యాలు, ఓ ఆర్ ఎస్, మందులు సిద్ధంగా ఉంచబడినట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, చిన్న జాగ్రత్తలతోనే వడదెబ్బ ప్రమాదాలను నివారించవచ్చు అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి పేర్కొన్నారు.

# అన్నదాతకు ప్రజా ప్రభుత్వం అండ

- కాంగ్రెస్ సర్కార్ రైతు పక్షపాతి.రైతు సంక్షేమానికి పెద్దపీట
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు

**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం రాఘవాపూర్ మరియు అప్పన్నపేట గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో మరియు రైతులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న అన్నదాతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలకులు కోతల పేరిట రైతుల శ్రమను దోచుకున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ సర్కార్ రైతులకు అండగా ఉంటూ రైతులకు కొనుగోళ్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటూ రైతుల మన్నలు పోతుందని స్పష్టం చేశారు. రైతుల ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యానికి 15 శాతం తేమ వచ్చేలా చూడాలని కోరారు. వర్షం కురిసిన కూడా ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది అలాగే వివిధ రకాల ధాన్యానికి సంబంధించిన రేట్లను సూచించే పట్టికలను ఏర్పాటు చేయాలని అధికా



రులకు సూచించారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేస్తు న్నామని వాటిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చెర్మన్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతుకు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంజూరు చేసిన నిధులతో నెహ్రూనగర్ లో నీటి ఎద్దడి తీర్చిన సర్పంచ్

ఎడపల్లి, ఏప్రిల్ 25 ( జనంసాక్షి ) : బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పైప్ లైన్ పనుల ద్వారా నెహ్రూ నగర్ సర్పంచ్ ముస్కాన్, ఉపసర్పంచ్ ఇమ్రాన్ ఖాన్ లు గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపారు. ఈ మేరకు బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి గ్రామంలో నీటి ఎద్దడి ఉందని విన్నవించగా వెంటనే స్పందించిన ఆయన నాలుగు లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని దాంతో గ్రామంలో పైపులైను బిగించి బోరు మోటర్ వేసి గ్రామస్తులకు నీటి ఎద్దడి పై శాశ్వత పరిష్కారం చూపించడం జరిగిందన్నారు. అడిగిన వెంటనే గ్రామం కోసం నిధులు మంజూరు చేసిన బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి సర్పంచ్ ముస్కాన్ ఉపసర్పంచ్ ఇమ్రాన్ ఖాన్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు హన్మాండ్లు, మొహమద్ ఇమ్రాన్, షేక్ సబర్, షేక్ మీరా సాబ్, అఖిల్ అహ్మద్, అయిఫ్ ఖాన్, జావీద్ ఖాన్, షేక్ ఖాజా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్‌క్లబ్ కార్యవర్గానికి ఘన సన్మానం

**వేములవాడ, ఏప్రిల్ 25 (జనంసాక్షి):** ఇటీవల నూతనంగా ఎన్నికైన వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులతో పాటు కార్యవర్గాన్ని శనివారం వేములవాడ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థంతో వార్తలు రాస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అన్యాయాన్ని ఎండగడుతూ వార్తలు రాస్తే మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ఎలాంటి జీతభత్యాలు తీసుకోకుండా రాత్రి పగలు తేడా లేకుండా వార్తా సేకరణలో గుర్తింపునిచ్చే వార్తలు రాస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రాపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కంకణాల సాయి శరత్, ప్రధాన కార్యదర్శి ఉల్లెందుల మల్లేశం, కోశాధికారి గడీల ప్రవీణ్ ,కార్యవర్గ సభ్యులు కొక్కుల శ్రీనివాస్, హబీబ్ భాషా, గొంగళ్ళ రవికుమార్ నగేష్, ఆంజనేయులు, నవాబ్ ఖాన్, తోపాటు టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.





## పెద్దపల్లి జిల్లా ఉద్యోగుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో ప్రాణాలు అర్పించిన ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ కు శ్రద్ధాంజలి ఘటించారు

**పెద్దపల్లి,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోరాట సాధనలో భాగంగా తన ప్రాణాలను అర్పించిన నర్సంపేట బస్ డిపోలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ కోల శంకర్ గౌడ్ కి పెద్దపల్లి జిల్లా ఉద్యగులందరూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4.30 గంటలకు మన ఐ డి ఓ సి ప్రాంగణంలో తెలంగాణ తల్లి వద్ద శంకర్ గౌడ్ కి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఉద్యోగ సంఘాల జే.ఏ.సీ. ఛైర్మన్ ఉ పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమలో భాగమేనని,ఏ ఉద్యోగికి కష్టమచ్చినా ఉద్యోగ సంఘాల జే ఏ సీ బాసటగా నిలుస్తుందని,ఉద్యోగులు అటు ప్రభుత్వంలోనూ ఇటు ప్రజల్లోనూ మమేకమై పని చేస్తారని, ఉద్యోగులకు వచ్చే అన్ని రకాల భత్యాలు ఇలా సమ్మెల అవసరం లేకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేస్తే ఉద్యోగులు ఇలా కుటుంబాలను ఒంటరి చేసే పరిస్థితులు రావని,ఉద్యోగులు ఇంకా స్ఫూర్తితో పనిచేస్తారని ప్రస్తుతించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ తూము రవీందర్, రంగారెడ్డి, కరుణాకర్, రవీంద్రనాథ్, రవీందర్, సాజిద్, రాజయ్య, రాజాప్రసాద్, అనిత శిల్ప, ఉమాదేవి, ఉమపద్మజ, సురేష్, శ్యామ్, రాజమహేందర్, ప్రకాష్, రవి,అఖిల్,నిఖిల్,రాము పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు
- గింజ కటింగ్ లేకుండా కొనుగోళ్లు
- ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు వారి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం మండలంలోని కనుకుల, రాముని పల్లి, మంచిరామి, తొగరాయి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు హాజరు కాగా ప్రత్యేక అధికారి మహమ్మద్ అలీ సహకార సంఘం సీఈఓ బొంగోని దేవేందర్ ఘన స్వాగతం పలికి కాలువ తో ఘనంగా సత్కరించారు. అనంతరం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి గింజ కటింగులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.అన్ని గ్రామాలలో ఐకెపి సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. రైతులెవరు ధైర్యపడవద్దని ప్రభుత్వం పూర్తి కొనుగోలు చేపట్టి మద్దతు ధరను అందిస్తామని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు విధిగా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం మ్యాచర్ వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని సూచించారు. రెండున్నర సంవత్సరాల కాలంలో 5 పసళ్ళు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేపట్టామని గత ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని 15 నుండి 20 కిలోల వరకు కటింగ్లు చేపట్టారని అన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కర్రే కవిత కుమార్, ఉప్పు లక్ష్మి, చిలుక స్రవంతి సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,డి సి ఓ శ్రీ మాల, మండల వ్యవసాయ అధికారిణి పైడితల్లి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రాములు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో పాటు రైతులు పలువురు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్

## ○ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒక వ్యక్తికి,జైలు శిక్ష



**సుల్తానాబాద్,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వన్ పర్సన్కు కోర్టు జైలు శిక్ష విధించింది. ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ, పట్టుబడిన నా తల వెంకటేశ్వరరావు, ఈరోజు సుల్తానాబాద్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ న్యాయమూర్తి దుర్గం గణేష్ సమక్షంలో హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి రూ.1000 జరిమానాతో పాటు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం వారిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రకుమార్ మాట్లాడుతూ,మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు అవసరమైన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

# మృతుడి కుటుంబానికి సర్పంచ్ చేయూత



**సుల్తానాబాద్,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** మండలంలోని నారాయణరావుపల్లి బేడ బుడగ జంగం కాలనీలో నివాసం ఉంటున్న పస్తం ఎల్లయ్య మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ సర్పంచ్ నామని రాజి రెడ్డి తమ వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నామని రాజిరెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి కష్టసమయాల్లో బాధిత కుటుంబాలకు గ్రామస్థులందరూ తోడుగా ఉండాలని, మానవత్వంతో సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.మృతుడి కుటుంబానికి ధైర్యం చెప్పి, వారికి అవసరమైన సహకారం అందించేందుకు ఎప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పొన్నం మణికాంత్, వార్డు సభ్యులు గుర్రం రమేష్, తూర్పాటి శ్రావణి, గ్రామ పెద్దలు స్థానికులు పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు.

# కార్పొరేట్ ఆసుపత్రుల ఆర్థిక దోపిడిని అరికట్టాలి

## బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 25 (జనంసాక్షి) :** సింగరేణి ఉద్యోగుల నుండి కార్పొరేట్ హస్పిటల్స్ ఆర్థిక దోపిడిని అరికట్టాలని బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి ఏరియా హస్పిటల్ నుండి నాణ్యమైన చికిత్స కోసం డాక్టర్స్ రిఫరల్‌గా హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మంచిర్యాల్, ఎంఓయూ ఆసుపత్రులకు రోగులను పంపిస్తూ వారి బంధువులకుగానీ మెరుగైన చికిత్స కోసం పంపినప్పుడు వారికి మెరుగైన చికిత్స చేయకుండా, రోగి ఆరోగ్య పరిస్థితిని చూడకుండా వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ మందులను, గ్లోవ్స్, శానిటేషన్, మెడికల్ సంబంధమైన వాటిని అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రోగులపై హెల్ కార్డు ఉన్నా కూడా కార్పోరేట్ ఆసుపత్రి యాజమాన్యాలు ఇష్టానుసారంగా బిల్లులు వేస్తున్నారని సింగరేణి ఉద్యోగులు మండిపడ్డారు. అలాగే ఉద్యోగులపై ఆర్థిక భారం మోపే విధంగా వారి నుండి అనుమతి పత్రం తీసుకుని, ఆదనంగా శాలరీ నుండి రికవరి చేసే విధానాన్ని మానుకోవాలని బీఎంఎస్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఏలాంటి ఆదనపు రికవరి లేకుండా కార్పోరేట్ హస్పిటల్స్‌లో మెరుగైన చికిత్స అందే విధంగా మార్పులు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆయన కోరారు.

# నారాయణరావుపల్లిలో తాగునీటి సమస్యలపై సర్పంచ్ నామని రాజిరెడ్డి ప్రత్యేక దృష్టి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 25(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావుపల్లి గ్రామంలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ నామని రాజిరెడ్డి తెలిపారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ తాగునీటి సరఫరా పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆర్జీ-2లో సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సిలింగ్

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 25 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా సిఈఆర్ క్లబ్‌లో శనివారం ఎన్‌సిడబ్ల్యూఎ గ్రూప్-1 ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్ జరిగింది. ఈ కౌన్సిలింగ్‌లో ఎస్ఓటుజియం మాలోత్ రాముడు హాజరై కౌన్సిలింగ్ ప్రారంభించి మాట్లాడారు. 140 క్వార్టర్‌లకు గాను 51 మంది హాజరై, 29 మందికి పారదర్శకంగా క్వార్టర్‌లు కెటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి ఏజియం (పర్సనల్) అరవింద్ రావు ఎఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవిందర్, డివైపియం వేణుగోపాల్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, వకీల్‌పల్లి సంక్షేమాధికారి నరేష్, సివిల్ అధికారిణి సోనియా, సిబ్బంది కలవేన రాజమౌళి, మహబూబ్ అలి, శ్రీలేఖ, రాజ్ కుమార్, ఓరం సురేష్, సేవాసమితి కన్వీనర్ అనూష తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత నేత్ర వైద్య శిభిరానికి విశేష స్పందన

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 25 (జనంసాక్షి) :** నగర పాలక సంస్థలోని 16వ డివిజన్‌లో ఉచిత నేత్ర వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ కార్పోరేటర్ మందల రమకిషన్ రెడ్డి హాజరై ప్రారంభించి మాట్లాడారు. గోదావరిఖనికి చెందిన భవ్య కంటి ఆసుపత్రి బృందంచే డివిజన్ ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన వారికి మందులతోపాటు కళ్ల అద్దాలను అందజేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిభిరానికి సుమారుగా 200మంది హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. అలాగే డివిజన్ ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలు భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవ్య, ఆసుపత్రి బృందం, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# 27 నుండి ఉచిత వేసవి క్రీడల శిక్షణ శిబిరం



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 25 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 యాజమాన్యం వేసవి సెలవుల సందర్భంగా ఉద్యోగుల, పరిసర ప్రాంత పిల్లల కోసం 25 రోజుల పాటు ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఏజీఎం (ప) పీ. అరవింద్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్జీ-2 ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి మే నెల 21 తేది వరకు వాలీబాల్,పుట్ బాల్, బాస్కెట్ బాల్ క్రీడలలో నైపుణ్యము పెంపొందించడానికి ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిభిరాన్ని 8వ కాలనీ అబ్దుల్ కలాం స్టేడియం నందు ఈ నెల 27 తేది సాయంత్రం 5 గంటలకు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల చిన్నారులు18 సం.లోపు వారు ఈ నెల 26వ తేదిలోపు ఆర్జీ-2 జియం ఆఫీస్ పర్సనల్ డిపార్ట్మెంట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజలకు వైద్య సేవలు సానుభూతితో అందించాలి

## వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**జగిత్యాల బ్యూరో ఏప్రిల్ 25(జనంసాక్షి)**
జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి)ను వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ఘనంగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,మన తెలంగాణ ప్రభుత్వం ప్రజపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు మరియు పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో ఈరోజు అంబారీపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రజల ఆరోగ్యం పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల విస్తరణలో భాగంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంబారిపేటతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఈ కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది ప్రజలకు సానుభూతితో సేవలు అందించాలని సూచించారు. ఈ కేంద్రంలో అవుట్ పేషెంట్ సేవలు, ప్రసూతి సేవలు, టీకా కార్యక్రమాలు, ప్రాథమిక చికిత్సలు అందించబడ తాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కూడా ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుభ్రత, పోషకాహారం, ఆరోగ్య నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇలాంటి సదుపాయం ఏర్పాటు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి సుజాత, డిప్యుటీ ఉప వైద్యాధికారి జైపాల్ రెడ్డి, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో శంకర్, స్థానిక సర్పంచ్ వేముల లక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

# గత పాలకుల దోపిడీకి చరమగీతం.. రైతులకు అండగా ప్రభుత్వం

## మల్లాపూర్ మండలంలోని ఐకెపి ,ఫాక్స్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**మల్లాపూర్,ఏప్రిల్ 25(జనంసాక్షి)**
మండలం సాతారం గుండంపెల్లి చిట్టాపూర్ ముత్యంపేట్ రాఘవపేట్ నడికుడ మొగిలిపేట ఓబులాపూర్ సంగం శ్రీరాంపూర్ దామరాజు పల్లి మల్లాపూర్ కుస్తాపూర్ రత్నాపూర్ సిర్పూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ పుష్పలత ఎమ్మార్వో రామచందర్ ఏబీఎన్ సీసీలు సర్పంచులు ఆయా గ్రామాల నాయకులు ముఖ్య అతిథులుగా వచ్చిన జువ్వాడి కృష్ణారావుఈ సందర్భంగా మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలు దోపిడీకి గురయ్యాయని అన్నారు. చివరకు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే క్వింటాలుకు నాలుగు నుంచి ఐదు కిలోలు తరుగు, తప్ప, తాలు పేరుతో కోతలు విధించేవారని కృష్ణరావు అన్నారు. 2023 లో ఏర్పాడిన ప్రజా ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు ఏలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎలాల జలపతి రెడ్డి గారు ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ వాకిడి భూమా రెడ్డి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు అభిమానులు అందరు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**రుద్రంగి ఏప్రిల్ 25 (జనంసాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో నటరాజ్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంగి మండల,గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా రుద్రంగి మండల 2025-26 ఆర్థిక సంవత్సరం కొరకు ఎస్.సి కార్పొరేషన్ క్రింది ఆన్ లైన్ లో నమోదు చేసుకున్న లబ్దిదారులకు సోమవారం రోజున ఉదయం 11:00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము యందు ఇంటర్వ్యూ లు నిర్వహించబడును. కావున ఆన్ లైన్ పేరు నమోదు చేసుకున్న లబ్దిదారులు మీ యొక్క ఒరిజినల్ ప్రతులతో హాజరు కాగలరని కోరనైనది.

# అంబారిపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆది శ్రీను కలెక్టర్ సత్యప్రసాద్

**కథలాపూర్,ఏప్రిల్ 25 (జనం సాక్షి)**
కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల మెరుగైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రచన సర్పంచి గంగరాజం ఉప సర్పంచ్ కరిపే సత్యనారాయణ ఎంపీడీవో శంకర్ ఎంపిఓ రాజశేఖర్ పి హెచ్ ఎన్ చంద్రకళ మరియు కాంగ్రెస్ నాయకులు తోట్ల అంజయ్య చెదలు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయతి నాగరాజు, ఎండి అజీమ్ సర్పంచ్ ఏఎంసీ చైర్మన్ పుంద్రా నారాయణరెడ్డి పలువురు కార్యకర్తలు ప్రజలు అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది






## జైతాపూర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సర్పంచ్ రాజు గౌడ్ జన్మదినం సందర్భంగా రక్తదానం, స్వీట్ల పంపిణీ

**ఎడపల్లి, ఏప్రిల్ 25 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం జైతాపూర్ సర్పంచ్, మండల సర్పం చుల సంఘం అధ్యక్షులు నాగుల రాజు గౌడ్ జన్మ దినాన్ని పురస్కరించుకొని శనివారం జైతాపూర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జైతాపూర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంతోపాటు అంగన్వాడి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అతి చిన్న వయస్సులోనే సర్పంచుగా గెలవడంతో పాటు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడగా ఎన్నిక కావడం గర్వకారణమన్నారు. సేవా దృక్పథంతో రాజకీయ రంగ ప్రవేశం చేసిన నాగుల రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం విశేషమన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవడంతోపాటు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్. కరటూరి సూర్యనారాయణ, మధు గౌడ్, కళ్యాణ్ గౌడ్, జైతాపూర్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించిన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

**ఎడపల్లి, ఏప్రిల్ 25 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం మంగల్ పాడు గ్రామంలో నిర్వహిస్తున్న ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంను శనివారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. సెంటర్లో ధాన్యం కొనుగోలు కేంద్రం తీరును పరిశీలించడంతోపాటు ధాన్యం తరలింపు కేటాయించిన రైస్ మిల్లు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దాన్యమును కొనుగోలు చేయాలని అలాగే కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు బాగులేనందున రైతుల పంటను వెంటనే తరలించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కొన్ని నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆదేశించారు. ఆయన వెంట ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి, ఏపీఎం రాజేందర్, కేంద్ర నిర్వాహకులు ఉన్నారు. అనంతరం ఇటుక బట్టీలను సందర్శించిన బోధన్ సబ్ కలెక్టర్ ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు లేబర్ కార్డు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లేబర్ కార్డు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇటుక బట్టి యజమానులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.





# అంతా మా ఇష్టం అదుపులేని ఇసుక దందా

**జగిత్యాల జిల్లా క్రైమ్ 25 జనంసాక్షి**

జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలం లోని బొమ్మెన తక్కలపల్లి గంభీర్పూర్ దూలూర్ గ్రామాలలో అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇసుక రవాణాను పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు సింగిల్ విండో చైర్మన్ అంటూ తమ అక్రమ ఇసుక దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ధనార్జన ధ్యేయంగా జేబులో సొమ్ము చేసుకుంటున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. కంచె చేను మేస్తే కాపాడేది ఎవరు అన్నట్లుగా అధికారుల తీరు ఆగమ్య గోచరంగా మారింది. ఇంత జరుగుతున్న అంతా మామూలుగా వ్యవహరిస్తున్నట్లు అధికారుల తీరు పట్ల పలు ఆరోపణలు ఉన్నాయి. రాత్రి వేళల్లో కార్లలో తిరుగుతూ దావతులు చేసుకుంటూ అడ్డు వచ్చిన వారిని బెదిరింపులకు పాల్పడడం వంటి సంఘటనలు అనునిత్యం జరుగుతూనే ఉన్నాయి. మైనర్లు వాహనాలు నడపడం మద్యం సేవించడం అక్రమంగా జెసిబిల ద్వారా లారీలు ట్రక్కులను లోడ్ చేస్తూ గుర్తు చప్పుడు కాకుండా అక్రమ ఇసుక రవాణాలను కొనసాగిస్తున్నారు. పలుచోట్ల డంపులను ఏర్పాటు చేసుకొని యదేచ్ఛగా దందాను కొనసాగిస్తున్నారు. సుమారు 50 ట్రక్కులు లారీలతో







రాత్రి వేళల్లో ఇసుకను మండల కేంద్రం నుండి తంలిస్తున్న మాకేం పట్టింపులే అన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. సంబంధిత ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అక్రమ ఇసుక రవాణాను అడ్డుకట్ట వేయాలని వాల్టా చట్టాన్ని కాపాడాలని భూగర్భ జలాలను నిర్వీర్యం చేయకుండా చూడాలని పర్యావరణవేత్తలు విద్యావేత్తలు శాస్త్రవేత్తలు మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుచున్నాను.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు
# టిప్పర్ లారీలు పట్టివేత

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 25 (జనంసాక్షి)**



శనివారం ఉదయం అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామ శివారులోని తెనాలి ప్రాంతం నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టిని కరీంనగర్ వైపు తరలిస్తుండగా, తీగలగుట్టపల్లి గ్రామం వద్ద పోలీసులు వాహనాలను అడ్డుకుని సీజ్ చేశారు. లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించిన అనంతరం, లారీ యజమాని, ఇద్దరు డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తదుపరి వారిని కోర్టుకు తరలించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా తెనాలి, పరిసర ప్రాంతాల్లోని మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.



## పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఐదవ తరగతిలో నాలుగు సీట్లు ఖాళీలు

**బోధన్, ఏప్రిల్ 25 ( జనంసాక్షి ) :**

బోధన్ పట్టణ శివారులోని పాండుఫారంలో గల పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో 2026 -2027 సంవత్సరంకు గాను ఐదవ తరగతిలో నాలుగు సీట్లు ఖాళీ ఉన్నట్లు కేంద్రీయ విద్యాలయం అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతిలో విద్యను అభ్యసించేందుకు ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 27వ తేదీ లోపు కేంద్రీయ విద్యాలయంలో తమ పిల్లల పూర్తి వివరాలతో కూడిన అప్లికేషన్ ఫారాలను అందించాలని వారు కోరారు. అప్లికేషన్ ఫారాలు కేంద్రీయ విద్యాలయంలో అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కేంద్రీయ విద్యాలయం అధికారులు వివరించారు.

## ఒడిశా రాష్ట్రానికి చెందిన కూలి మహిళ ఆత్మహత్య

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 25 (జనంసాక్షి)**



ఒడిశా రాష్ట్రానికి చెందిన దంపతులు బ్రతుకుతెరువు కోసం మూడు నెలల క్రితం కరీంనగర్ రూరల్ మండలంలోని చర్లభూత్కూరు గ్రామంలోని ఇటుక బట్టీల వద్దకు వచ్చి కూలి పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో 23 ఏళ్ల మహిళ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో పాటు మానసిక సమస్యలతో బాధపడుతూ పనికి వెళ్లకుండా తన 9 నెలల పాపతో గదిలోనే ఉంటోంది. ఈ నెల 23వ తేదీ ఉదయం ఆమె భర్త పనికి వెళ్లిన సమయంలో, మహిళ గదిలోని ఇనుప పైపుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు గమనించి వెంటనే చీరను విప్పి భర్తకు సమాచారం ఇచ్చారు. అనంతరం ఆమెను చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, ఆమె తండ్రి కేటాకీ కరీంనగర్‌కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమార్తె గత కొద్ది రోజులుగా మానసిక స్థితి సరిగా లేక జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివాహం ఏడు సంవత్సరాల లోపు జరిగినందున తహసీల్దార్ నరసింహారావు ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**ఎడపల్లి, ఏప్రిల్ 25 ( జనంసాక్షి ) :**

ఎడపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెప్పులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు చేతుం మీదుగా అందించారు. బోధన్ శాసనసభ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారులు శ్రీ ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిరంతర ప్రక్రియగా చేపడుతున్న, ఎడపల్లి గ్రామానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ తో పాటు బ్లాక్ అధ్యక్షులు బిల్లా రామ్మోహన్, ఎడపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, బోధన్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, డల్లా సురేష్, మస్తాన్, శివరాం ప్రసాద్, సదక్, పల్లికొండ గోపి, మచ్కూర్ మోహన్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ విలీనం పై హర్షం

## కరీంనగర్‌లో సీఎం రేవంత్, మంత్రి పొన్నం చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 25 (జనంసాక్షి) :**తెలంగాణ ఆర్టీసీ కార్మికుల దశాబ్దాల కలను నెరవేరుస్తూ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం,11% పీఆర్సీ ప్రకటించడంతో పాటు అన్ని డిమాండ్లను నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, కరీంనగర్‌లో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వన్ డిపో వద్ద సంబరాలు జరుపుకున్నారు. కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ నేతృత్వంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆర్టీసీ కార్మిక సోదరులకు కాంగ్రెస్ నేతలు మిఠాయిలు పంచి సంబరాలు చేసినారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ... ఆర్టీసీ కార్మిక సోదరులకు ఇది చారిత్రక రోజు అని మాటలు చెప్పి మోసం చేసిన గత పాలకుల కళ్ళు తెరిపించిన రోజు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహకారం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో నేడు ఆర్టీసీ విలీనం, 11% పీఆర్సీ సాకారమయ్యాయని ఇది కార్మిక పక్షపాత ప్రభుత్వానికి నిదర్శనమని, దశాబ్దాలుగా కన్నీళ్లు పెట్టుకున్న ఆర్టీసీ కుటుంబాల్లో నేడు వెలుగులు నింపామని, కార్మికుల ఉసురు పోసుకున్న వాళ్లకు ఇది చెంపపెట్టని మా ప్రభుత్వం ఎప్పుడూ కార్మికుల పక్షానే ఉంటుందని అన్నారు. ఆర్టీసీ కార్మిక సంఘం ఐఎన్టియుసి జిల్లా కార్యదర్శి టి ఆర్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి పొన్నం ప్రభాకర్ మా గోడు విన్నారని, మా



బతుకులు మార్చారని ప్రభుత్వంలో విలీనం అంటే మాకు ఉద్యోగ భద్రత, 11% పీఆర్సీ అంటే మా పిల్లల భవిష్యత్తు, మా కుటుంబాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని, ముఖ్యమంత్రికి, మంత్రివర్గ సభ్యులకు కరీంనగర్ జిల్లా ఆర్టీసీ కార్మికుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నా మని



అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్తాక్ అహ్మద్, కుంభాల రాజు కుమార్, వీర దేవేందర్, శ్రీరాముల రమేష్, ఇమ్రాన్, గడప శ్రీనివాస్, ఇమ్రాన్, పెంట శేఖర్, అరుణ్, శ్రీనివాస్ గౌడ్, వసీం, యూనియన్ నాయకులు టిఆర్ రెడ్డి, ఎన్ కె దాసు, లతోపాటు పలువురు యూనియన్ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# జనాభా లెక్కల నమోదుపై అవగాహన సదస్సు



**గంభీరావుపేట ఏప్రిల్ 25(జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని మహిళ సమైక్య భవనంలోదేశ వ్యాప్తంగా చేపడుతున్న జనగణన జనాభా లెక్కల నమోదుకు ప్రజలు సహకరించాలని అలాగే స్వీయ గణన ద్వారా మీ పూర్తి సమాచారాన్ని ఆన్లైన్ చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. తహశీల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.మన గ్రామం,మన రాష్ట్రం,మన దేశం,అభివృద్ధి చెందాలంటే ముందుగా జనాభా లెక్కల నమోదు కార్యక్రమంవిజయవంతంగా పూర్తి కావాలని అలా పూర్తి కావాలి అంటే ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండి జనగణనకు సహకరించాలని కోరారు.దేశవ్యాప్తంగా చేపడుతున్న జనాభా లెక్కల నమోదుకు ప్రజలు సహాకరించాలన్నారు.. అలాగే స్వీయ గణన అనగా ఆన్లైన్ లో మీకు సంబందించిన పూర్తి వివరాలను అనే వెబ్సైట్ లో మీరే నమోదు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఆన్లైన్ లో జన గణన నమోదు చేసుకోవడం ద్వారా సమయం ఆదా అవుతుందని అన్నారు. మీ కుటుంబ వివరాలు, ఫోన్నంబర్, జిల్లా,పట్టణం, గ్రామం,పిన్ కోడ్,వివరాలతో పాటు మీ ఇంటి వివరాలు, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలని అలాగే ఇంటి వద్ద లోకేషన్ ఆన్ చేసి అ స్థలంలో రెడ్ మార్క్ చేసిన అనంతరం సబ్మిట్ చేయాలని ఆ తర్వాత మీకు ఒక ఐడినంబర్ వస్తుందని మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఎస్సీ ఐడి చూపిస్తే అప్రూవ్ చేస్తారని అన్నారు.దేశ జనాభా లెక్కలు అంటే వట్టి లెక్కలు కావని మన అభివృద్ధి కి పునాది అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ మారుతి రెడ్డి రెడ్డి ఎంపీడీవో రాజేందర్ ఎం పి ఓ సుధాకర్ ఎస్సై అనిల్ ఆర్ ఐ లు ప్రశాంత్ సత్యనారాయణ లతోపాటు మండలానికి చెందిన సర్పంచులు కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు



## చిగురుమామిడి లో ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ నాయకుల సంబరాలు..

**చిగురుమామిడి ఏప్రిల్ 25(జనంసాక్షి):** తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు ప్రభుత్వం అంగీకరించడంతో ఆర్టీసీ కార్మికులు,కాంగ్రెస్ నాయకులు చిగురుమామిడి మండల కేంద్రంలో సంబరాలు చేసుకున్నారు. చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అధ్వర్యంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు 11శాతం పిఆర్సిని పెంచినందుకు చిగురుమామిడి మండల కేంద్రంలో ఆర్టీసీ కార్మికులతో కలిసి ఘనంగా సంబరాలు జరుపుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు రాష్ట్ర మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు,మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్,డిసిసి కార్యదర్శులు సాంబారి బాబు,బదుకోలు దేవేందర్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు చిట్టిమల్ల రవీందర్,ఆలయ కమిటీ డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిలెల్ల రమేష్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్,మిట్టపల్లి ఆదర్శ్, మండల సీనియర్ నాయకులు గజ్జల రాములు,పోటు మల్లారెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి,గ్రామశాఖల అధ్యక్షులు పుదరి వేణుగోపాల్ గౌడ్,వంగ కనకయ్య,ఎలగందుల లక్ష్మణ్,బాలచారి ,బెజ్జంకి, అంజయ్య, శివంజనేయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.




## మెగా డీఎస్సీ, ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని నిరుద్యోగ జేఏసీ నిరసన

**కరీంనగర్ టౌన్ , ఏప్రిల్ 25: ( జనంసాక్షి )** నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కరీంనగర్ గీత భవన్ చౌరస్తాలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ మెగా డీఎస్సీతో పాటు ఇతర ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయలేదని నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన కారణంగా భారీ ట్రాఫిక్ జాం ఏర్పడింది. సమాచారం అందుకున్న టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి ఘటనాస్థలానికి చేరుకుని నిరసనకారులతో చర్చించారు.వారి సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో నిరుద్యోగులు నిరసనను విరమించారు.



## సిరికొండ గ్రామంలో నత్త నడకన వడ్ల కొనుగోలు కేంద్రాలు

**ప్రారంభోత్సవాలు కేవలం ఫోటోషూట్లకే పరిమితం అయ్యాయి**

**సిరికొండ ఏప్రిల్ 25( జనంసాక్షి)** సిరికొండ గ్రామంలో ప్రారంభించిన వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రాక్టికల్‌గా పనిచేయడం లేదు. తీవ్రమైన హమాలీల కొరత కారణంగా రైతులు తెచ్చిన వడ్ల కుప్పలు ఎక్కడ వేసారో అక్కడే పేరుకుపోయి ఉన్నాయి.రాబోయే నెల రోజుల్లో వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో, రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఇలాంటి నిర్లక్ష్య పరిపాలనను ఎన్నడూ చూడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను ప్రశ్నిస్తే సరైన స్పందన లేకుండా నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించినందుకు ఇప్పుడు శిక్ష అనుభవిస్తున్నామనే భావన రైతుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, అవసరమైన హమాలీలను సమకూర్చి వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి. లేకపోతే రైతులు రోడ్డు మీదకు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం విడాలని కోరుతున్నారు.

## రిటైర్మెంట్ సందర్భంగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో హోం గార్డ్ అఫ్జల్‌కు ఘన సన్మానం



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 25 (జనంసాక్షి)** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో దీర్ఘకాలంగా విధులు నిర్వహించిన హోం గార్డ్ అఫ్జల్ గారు 42 సంవత్సరాలపాటు పోలీస్ శాఖకు అంకితభావంతో సేవలందించి ఈ రోజు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణంలో ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు.అఫ్జల్ గారు తన సేవా కాలమంతా క్రమశిక్షణ, నిజాయితీ, విధి నిబద్ధతతో పనిచేసి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఎప్పుడూ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండి, అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ సహచరులకు ఆదర్శంగా నిలిచారు.పదవీ విరమణ సందర్భంగా పోలీస్ సిబ్బంది అఫ్జల్ గారిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి గారు, సబ్ ఏస్ఐ నరేష్ గారు, ఏఎస్ఐ లక్ష్మా రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ అఫ్జల్ గారి సేవలు పోలీస్ శాఖకు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అఫ్జల్ గారు మాట్లాడుతూ తనకు సహకరించిన ఉన్నతాధికారులు, సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసిన ఈ దీర్ఘ ప్రయాణం తనకు గర్వకారణమని, భవిష్యత్తులో కూడా సమాజానికి సేవ చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.పదవీ విరమణ అనంతరం అఫ్జల్ గారికి ఆరోగ్యం, ఆనందం, శాంతి నిండిన జీవితం కలగాలని పోలీస్ సిబ్బంది ఆకాంక్షించారు.

## అనుమతులు లేని బావి తవ్వకంపై చర్యలు తీసుకోవాలి

**చిగురుమామిడి రెవెన్యూ కార్యాలయం ముందు బైఠాయించిన మహిళా రైతు కుటుంబ సభ్యులు..**



**చిగురుమామిడి ఏప్రిల్ 25 (జనంసాక్షి):** రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నవాబు పేటకు చెందిన దళిత మహిళా రైతు బోయిని లక్ష్మీ కుటుంబ సభ్యులు,అంబేద్కర్ సంఘాల నాయకులు శనివారం చిగురుమామిడి తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. బాధిత రైతు వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని లక్ష్మీ అనే దళిత మహిళా రైతు సర్వే నంబర్ 735,736ఇ కు చెందిన వ్యవసాయ భూమి పక్కన అదే గ్రామానికి చెందిన కూతురు రవీందర్ రెడ్డి అనే రైతు తన వ్యవసాయ భూమిలో వాల్టా చట్టం అనుమతులు తీసుకోకుండా అక్రమంగా గత నెలలో మూడు బోరు బావులు తవ్వించాడు. అదే కాక కనీస నిబంధనలు పాటించకుండా వ్యవసాయ బావిని కూడా అక్ర మంగా తవ్వించ సాగాడని తెలిపారు. పక్క భూమి వ్యక్తి కదా అని మహిళా రైతు లక్ష్మీ దానిపై ఆటంకం చేయలేదు కానీ రవీందర్ రెడ్డి ఇదే అదనుగా చేసుకొని ఈ నెల 19న ఆదివారం బోరు బావులు తవ్వే డ్రిల్లింగ్ లారీతో ఏకంగా లక్ష్మీ భూమిలో ఉన్న వ్యవసాయ బావి వైపుగా సైడ్ బోర్లు వేయించగా గమనించి ఈ నెల 20న సోమవారం మహిళా రైతు అక్కడి వెళ్లి సైడ్ బోర్లు వేయడం వల్ల తమ బావిలో నీళ్లు అందక భవిష్యత్ లో తమకు నష్టం వాటిల్లుతుందని అడుగగా రవీందర్ రెడ్డి వారించి మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అనే అహంభావంతో మాట్లాడగా దళిత మహిళా రైతు లక్ష్మీ సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసింది.రెవెన్యూ అధికారులు బావి తవ్వే ప్రదేశానికి వెళ్లి బోరు బావులు తవ్వే లారీని విచారణ నిమిత్తం స్వాధీనం చేసుకున్నారు.కాగా సంబంధిత విషయంపై రెవెన్యూ అధికారులు స్పందించకుండా వారం రోజులుగా చర్యలు తీసుకోక పోవడంతో శనివారం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తు మహిళా రైతు కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని చిగురుమామిడి తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు.విషయం తెలుసుకుని స్పందించిన తహశీల్దార్ ముద్దసాని రమేష్ వారితో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు సాంబారి కొమురయ్య,మంద శ్రీనివాస్,మాజీసర్పంచ్ వంతడుపుల వెంకట స్వామి,బిఎస్పీ నియోజకవర్గ నాయకుడు రాజు,ఎం ఆర్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సతీష్,సురేష్,విజయ్ కుమార్, బాధిత రైతు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.